ఆంధ్రపత్రిక

3170/19

The Andhra Patrika, Madras. | Regd. No. M. 1118 Vol. 34 No. 313 SATURDAY 6th MARCH 1948 | వెల ఒక అణా | Founder: K. Nageswara Rao

"కాశ్మీర్‌లో ప్రజల సహకారం లేకపోతే మేము ఒకక్షణమైనా వుండలేము"

మధ్యతరగతివారిపై పన్నుభారం తగ్గింప ఆర్థికమంత్రి సంసిద్ధత

అధినివేశశాసనసభ విమర్శకు షణ్ముఖంచెట్టిగారి సమాధానం

"పేదప్రజల క్షేమాభ్యుదయాల విషయమై ఇకపైన రాష్ట్రప్రభుత్వాలే బాధ్యత వహించాలి"

న్యూఢిల్లీ, మార్చి 4: "మధ్యతరగతి దిగువశ్రేణికి చెందినవారి పన్నుభారం తగ్గించే ఏ ప్రతిపాదనలనైనా సెలెక్టుకమిటీలో నేను అత్యంత సానుభూతితో పరిశీలిస్తాను. వుప్పుపైని ఎక్సయిజు పన్ను హెచ్చించడంవల్ల ధరలు పెరిగేపక్షంలో అప్పుడు ధరలనే కంట్రోలు చేయడం జరుగుతుంది. పేదవారిపై పన్ను తగ్గించేబాధ్యత ఉప్పుపన్ను రద్దయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వాలమీదనే ఉంది. రాష్ట్రాల అభివృద్ధి పథకాలకు కేంద్రప్రభుత్వం అవిరళంగా విరాళా లిస్తున్నది. కనుక పేదప్రజల క్షేమాభ్యుదయాల విషయం రాష్ట్ర ప్రభుత్వాలే శ్రద్ధ వహించాలి."



అని అధినివేశ ప్రభుత్వ ఆర్థిక శాఖానభ్యుడు శ్రీ ఆర్. కె. షణ్ముఖం చెట్టిగారు శాసనసభ బడ్జెట్ విమర్శలకు సమాధానం ఇస్తూ తను అదనపుపన్నుల ప్రతిపాదనలను సమర్థించుకొన్నారు. ప్రభుత్వ పన్ను విధింపు పద్ధతులు ప్రభుత్వ ఆర్థికస్థితి పరిశీలన కొరకు పరిశోధకసంఘాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇటూ ఆయవ్యయ అంచనాలు తయారుచేసేముందు వివిధ రాష్ట్రాల ఆర్థికమంత్రుల సమావేశం జరిపి పరిస్థితులదర్శించి తదనుగుణంగా అంచనాలు తయారుచేయుటకు ఆలోచిస్తున్నామనీ అప్పుడప్పుడు ఆర్థికమంత్రుల సమావేశాలు జరపడం ప్రయోజనకరం [illegible] కాగలదని తాము భావిస్తున్నామనీ షణ్ముఖం చెట్టిగారన్నారు.

పాకిస్థాన్ ఎగుమతి దిగుమతి వ్యాపారంపై సుంకం విధించడంవల్ల సాలుకు 9 కోట్ల రూపాయలు ఆదాయం రావచ్చునన్నారు. తాను పెట్టుబడిదారుల పక్షపాతిని గాననీ పెట్టుబడిదారులు ఈ ఏడాదిలో సక్రమంగా నడుచుకొనకపోతే పన్ను తగ్గింపును గురించి తిరిగి విచారించవలసి ఉంటుందనీ హెచ్చరించారు.

పత్రికల విమర్శలన్నింటికీ ఆర్థికమంత్రి [illegible] ఇచ్చారు. తనపై మోపబడిన ఆరోపణలన్నింటినీ నిరాధారములని ఖండించివేశారు. ప్రపంచ విక్రయశాలలో [illegible] ధరలు తగ్గుతున్నవనీ అందువల్ల ఈ సంవత్సరం ఎక్సైజీల క్రింద కేటాయించిన మొత్తంలో కొంత మిగులవచ్చునని వెల్లడించారు. చెట్టిగారు

(6-వ పేజీ చూడుడు)

జెకోస్లోవేకియాలో రక్తరహిత విప్లవం

రక్షణశాఖోద్యోగులకు జాన్ మాజరిక్ ఉద్బోధ

ప్రాగ్, మార్చి 4: జెకోస్లోవేకియా ప్రభుత్వంలో ప్రస్తుతం ఏ పార్టీకీ చెందని విదేశాంగమంత్రిగా పనిచేస్తున్న జాన్ మాజరిక్ తన దేశం గడచిన కొన్ని రోజులలో "రక్తరహిత విప్లవాన్ని" ఎదుర్కొన్నదని ప్రకటిస్తున్నాడు. జాతీయరక్షణ శాఖోద్యోగుల సమావేశంలో ఉపన్యసిస్తూ ఇతడు ఈవిధంగా హెచ్చరిక చేశాడు:

"మన చరిత్ర నూత్నఘట్టంలో పడుతున్నది. ఈ ఆశ్చర్యకరమైన పరివర్తన ఘడియలలో నా విశ్వాసం, భావాలు ఏవిధంగా వుండేదీ సువిదితమే. పరిస్థితి ఆరోజు కారోజు తేటతెల్లమైన [illegible] స్థానం ఎక్కడ అనే విషయాన్ని ఆలోచించుకోవలసిన అగత్యమే లేకపోయింది. నేను మన సారా ప్రేమిస్తున్న జెక్, స్లోవాక్ ప్రజలలోనే నా స్థానమని నిర్ణయించుకున్నాను. కొంతమంది ప్రతిఘటన ప్రారంభించారని తెలియగానే నా హృదయం పరితపిస్తున్నది. హిట్లర్‌పై ప్రతిఘటన జరిపాము. [illegible] మన [illegible] సంబంధీకులనే, మన సోదరులనే, మన స్వంత రిపబ్లిక్ ప్రభుత్వాన్నే ప్రతిఘటించడమా? [illegible]"

జెకోస్లోవాకియానుంచి కమ్యూనిస్టు వ్యతిరేకుల పలాయనం

[illegible]

బాహ్యశత్రువులు చేస్తున్న అసత్యారోపణలకు నెహ్రూ సమాధానం

"పాకిస్థాన్ ఎంతవరకు వీలైతే అంతవరకే లాబట్టుకుందామని తాపత్రయపడుతున్నది"

న్యూఢిల్లీ, మార్చి 5: "కాశ్మీర్‌లో జరిగిన ఘోరకృత్యాలలో తమ కేమాత్రం బాధ్యత లేదని ఒకవైపు చెబుతూ, పాకిస్థాన్ ప్రభుత్వం ఆ సంస్థానంలో తమభాగంక్రింద ఎంతవరకు వస్తే, అంతవరకే తీసుకుందామని మరొకవైపు తాపత్రయపడుతున్నది," అని అధినివేశ శాసనసభలో భారత ప్రధాని నెహ్రూ ఈరోజు కాశ్మీర్ సమస్యపై ఒక ప్రధానమైన ప్రకటన చేశారు.

కాశ్మీర్ సమస్య కేవలం మతవివాదమనీ, అక్కడవున్న ముస్లిం ప్రజాబాహుళ్యానికి ప్రతికూలంగా హిందువులను, సిక్కులను బలపరచడానికే భారతప్రభుత్వం ఆ సంస్థానంలో జోక్యం కలిగించుకున్నదనీ మన బాహ్యశత్రువులు, విమర్శకులు విధివిరామం లేకుండా మనలను విమర్శిస్తున్నారు. ఇంతకంటె ఘోరమైన అభూతకల్పన మరొకటి వుండదు. సేనలు మొదలైనవాటి సహాయం ఎంత విరివిగా వున్నప్పటికీ, సంస్థాన ప్రజలలో అధిక సంఖ్యాకులు బలపరచి, మన అండన నిలవందే, మనం అక్కడ ఒక్క క్షణమైనా వుండలేము. కాశ్మీర్ ప్రజలలో అధిక సంఖ్యాకులంటే ముస్లింలేనని వేరే చెప్పనవసరం లేదు," అనికూడా నెహ్రూ ఉద్ఘాటించేసరికి సభికులు హర్షధ్వానాలు చేశారు.

"నిరంకుశపరిపాలన [illegible] కాశ్మీర్ సంస్థానాధిపతిని బలపరచడానికే భారతప్రభుత్వం అక్కడ ప్రవేశించిందనడం [illegible] సంస్థానంలో [illegible] వుండదు [illegible] ప్రజాప్రభుత్వం [illegible] తదితరులకు [illegible] అప్పుడప్పుడే పాటించి [illegible] పరంగా [illegible]

[illegible] ఈ పరిస్థితుల్లో మనపై ఇట్టి ఆరోపణ [illegible] ప్రజలు [illegible] పురుషులు [illegible] కాశ్మీర్ [illegible] స్వాతంత్ర్యం [illegible] పోరాడే [illegible]

(3 వ పేజీ చూడుడు)

షేక్ అబ్దుల్లాకు కాశ్మీర్ ప్రధానామాత్యపదవి

ప్రభుత్వానికి ఇకనుంచీ సంపూర్ణ మంత్రివర్గ హోదాఇస్తూ మహారాజా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5: "కాశ్మీర్‌లో ప్రస్తుతం ఉన్న అత్యవసర ప్రభుత్వ స్థానే ఒక తాత్కాలిక ప్రజాప్రతినిధి ప్రభుత్వాన్ని స్థాపిస్తూ కాశ్మీర్ మహారాజా నేడొక ఉత్తర్వు చేశాడని పండిత నెహ్రూ ఈరోజు అధినివేశ శాసనసభలో ప్రకటించాడు. ఈ తాత్కాలిక ప్రభుత్వం షేక్ అబ్దుల్లా నాయకత్వాన ఏర్పాటు చేయబడుతుందనీ, షేక్ అబ్దుల్లా సలహాను అనుసరించే ఇతర మంత్రులను నియమించడం అవుతుందనీ నెహ్రూ చెప్పారు.

మార్చి 1 నుంచి షేక్ అబ్దుల్లా ప్రధానమంత్రిగా పనిచేయనున్నాడు. తాత్కాలిక మంత్రివర్గం సమష్టిబాధ్యతగల ప్రభుత్వంగా వ్యవహరిస్తుంది. మహారాజా నియమించే దివాను కూడా మంత్రివర్గంలో ఒక సభ్యునిగా ఉంటాడు. పరిస్థితులు కుదుటపడిన వెంటనే వయోజన [illegible] ప్రాతిపదికపై [illegible] జాతీయ శాసనసభకు ఎన్నికలు జరుగుతాయి; ఆ శాసనసభ సంస్థానానికి నూతన రాజ్యాంగాన్ని రచిస్తుంది."

మహారాజా [illegible] నెహ్రూ ప్రకటించగానే సభాసదులు హర్షధ్వానాలతో ప్రతిధ్వనింపచేశారు. సంస్థానాల విషయంలో సర్దార్ పటేల్ ప్రదర్శించిన చాకచక్యాన్ని ప్రశంసించినప్పుడు కూడా సభికులు హర్షధ్వానాలు చేశారు.

ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడానికి

ఏ. ఐ. సి. సి. సభ

బొంబాయి, మార్చి 4: కాంగ్రెసు అ. భా. కమిటీసభ ఏప్రిల్ 24, 25 తేదీలలో బొంబాయి గోవాలియాటాంక్ మైదానమునొద్ద జరుగునని తెలియుచున్నది. కార్యనిర్వాహకవర్గం [illegible] ఏప్రిల్ 21, 22 తేదీలలో ఢిల్లీలో సమావేశమగును. ఏప్రిల్ 23 తేదీ ఉదయము వర్కింగ్‌కమిటీ సభ్యులు [illegible]

ప్రభుత్వపన్నువిధానంపై శాసనసభ్యుల తీవ్రవిమర్శ

అధినివేశశాసనసభలో బడ్జెట్ చర్చ సమాప్తి

న్యూఢిల్లీ, మార్చి 4: బడ్జెట్‌పై అధినివేశ శాసనసభలో ఈ వేళ జరిగిన చర్చ [illegible] ఇది బీదప్రజలకు [illegible] చేసినట్లు [illegible] అనేక [illegible] పన్నులు [illegible] తగ్గించాలని [illegible]

[illegible]

కంట్రోళ్ల ప్రసంగం

బడ్జెట్ [illegible] కంట్రోళ్లు [illegible]

(8-వ పేజీ చూడుడు)

మహాత్ముని అహింసావలం బిగామార్చిన సంఘటనలు

లండన్ పత్రికలో పోలక్ వివరణ

లండన్, మార్చి 4: [illegible] "ఇండియన్ ఒపీనియన్" సంపాదకుడు నుండిన హెచ్. ఎస్. ఎల్. పోలక్ గారు ఈ మాసపు కాంటెంపొరరి రివ్యూలో ఒక వ్యాసం వ్రాయుచు [illegible] అహింసా [illegible]

"1904 [illegible] మహాత్ముని కలిసికొంటిని. [illegible]

[illegible] గాంధీ [illegible] హింసా [illegible]

(8 వ పేజీ చూడుడు)



గంటల పంచాంగము

సర్వజిత్ సం॥ మాఘ బ॥ ఏకాదశి
1948 సం॥ మార్చి 6 శనివారం
శ. ఏకాదశి సా 5-24 ఉ.షా రా 4-6 వర్జ్యం వ 10-5 ల 11-58 కు

బ॥ ద్వాదశి మార్చి 7 ఆదివారం
బ॥ ద్వాదశి సా 7-58 శ్ర 24-0 వర్జ్యం వ 8-36 ల 10-24 కు.



ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ మాఘ బ॥ ఏకాదశి
శనివారము

ఆర్థిక మంత్రి వివరణ

బడ్జెటు చర్చానంతరము ఆర్థిక సభ్యులు ఆర్. కె. షణ్ముఖం చెట్టి గారిచ్చిన ఉపన్యాసము, విమర్శలకు సమాధానముగ మాత్రమే గాక, బడ్జెటు ఏ ఉద్దేశములతో కూర్పబడినది సుబోధకముగ తెలియజేసినది. అందువల్ల విమర్శలకు వాదరూపముగ నిచ్చు సమాధానముకన్న పటుత్వముగ నున్నది. వర్తక లాభముల పన్ను తగ్గింపు, కాఫీ, టీ, పొగాకు వగైరా మొదలైనవాటిపైన పన్ను అధికముచేయుట బడ్జెటు ప్రతిపాదనలలో ప్రాముఖ్యముగ కనుపడి ధనికవర్గమునకు అనుకూలముగ సామాన్య పౌరునికి ప్రతికూలముగ ఉన్నట్లు తోచక మానదు. ఈ విమర్శకు ఆధారము లేదని వివరించి చెప్పెను. కేవలము పన్నుల రద్దుమూలమున గాని, అధికము చేయుట మూలమున గాని బీద పౌరునికి ఉపశాంతిని కలిగించునది తన బడ్జెటులో లేదని ఆయన అంగీకరించెను. అసలు ఆ దృష్టితో కూడ చూచుట సమంజసము కాదు. బీద పౌరులందరు ప్రత్యక్ష పన్ను చెల్లించువారుండనే ఉండరు. కాని పోయిన మధ్య తరగతివారికి క్రొత్త పన్నులు భారము కాక తప్పదు. ఈ విషయమును ఆర్థిక సభ్యుడు అంగీకరించి ఆ తరగతి ప్రజలకు పన్నులను తగ్గించు ప్రతిపాదనలను అనుకూల భావముతో పరిశీలించెదనని వాగ్దానము చేసెను.

పాకిస్థాను ఈనెల 1-వ తేదీ నుండి పరాయి దేశముగ పరిగణింపబడును. కాబట్టి అక్కడనుండి దిగుమతులమీద, అక్కడికి వెళ్లే ఎగుమతులమీద వేయు సుంకముల ద్వారా అదనపు ఆదాయము లభించగలదు. [illegible] పన్నులను తగ్గించుటకు అభ్యంతరము [illegible] 3500/-ల ఆదాయము మున్నవారికి [illegible] పన్నును వర్తింపచేయకూడదను సూచనను [illegible] కాఫీ టీ మొదలైనవాటిపై విధింపదలచిన అదనపుపన్నును కూడ రద్దు చేయవలసి యున్నది. [illegible] ఆదాయపు పన్ను కొంత ప్రమాణములో [illegible] వర్తింపచేయు [illegible] వస్తువుల మీద పన్ను వాటిని వినియోగించు [illegible] ప్రజలమీద పడగలదు. కేంద్రప్రభుత్వ బడ్జెటు ద్వారా బీద పౌరునికి ప్రయోజనము కలిగించవలెనని ప్రయోజనకరమైన [illegible] సంపాదన మార్గములను చూపవలెను. అందుకు దేశములో ఉత్పత్తి సాధనములను అధికము చేయుటతప్ప మార్గము [illegible] అందుకుగను పైన పే[illegible] కేటాయింపబడినదని ఆర్థిక సభ్యుడు తెలిపెను.

అధికలాభముల పన్ను సూపర్ టాక్సును తగ్గించుట దేశములో విశ్వాసమును కలిగించుటకే ప్రధాన ఉద్దేశమని తెలిపెను. నేటి దేశ రాజకీయ వాతావరణములో ఈ వాదము తేలికగ నచ్చదు. అధిక లాభముల పన్ను తగ్గింపు వల్ల ఏదో తగ్గింపు వచ్చినదను తృప్తి తప్ప విశేషఫలితము ఉండదు. గత సంవత్సరము లియాకత్ అలీఖాన్ గారి బడ్జెటు వ్యాపార పారిశ్రామిక రంగమునందు పెద్ద సంచలనము కలిగించినది. ఒకవిధముగ [illegible] కలుగజేసినది. షణ్ముఖం చెట్టిగారు ఆ పన్ను తగ్గించుట కేవలము సుహృద్భావ సూచన తప్ప వేరు కాదు. పారిశ్రామికులు గనుక ఈ పన్ను తగ్గింపును పురస్కరించుకొని ఉత్పత్తిని అధికము చేయుటకు పోయినగాని ఆదాయపు పన్ను పెరుగక పోయి[illegible] వైఖరిని పూర్వకాలపు [illegible] మనసిరి గాని, అది ఎలా సిద్ధించగలదో చెప్పటకష్టము. సూపర్ టాక్సు తగ్గింపులో మధ్యతరగతి వారికి ప్రయోజనము కల్పించు ఉద్దేశముతో చేసిన [illegible] పెట్టినది కేవలము కొద్ది ధనికవర్గము కాక మధ్యతరగతివారనే ఉందురని ఆర్థిక సభ్యుడు తెలిపెను. ఈ వాదమును కొంతవరకు అంగీకరింపవచ్చును. ఆయన చెప్పినట్లు దేశ సాంఘిక నిర్మాణమునకేగాక, ఆర్థిక నిర్మాణమునకు నాడి మధ్యతరగతివారే అన్న అనుమాట నిజము. అందువల్లనే అవసర వస్తువులైన కాఫీ, టీ, సూపారి మొదలైన వాటిమీద పెంచదలచిన పన్ను కూడదని చెప్పవలసి యున్నది. పన్నులవల్ల ప్రధానముగ మధ్య తరగతివారే బాధ పడవలసి యున్నది.

"బడ్జెటును కూర్చుటలో ధనిక వర్గమును సంతృప్తి పరచవలెనని నా ఉద్దేశము కాదు. బీదవానికి శాంతి నిచ్చినానని చెప్పను. మన దేశ ఆర్థిక ఖజానా వ్యవహారములను మొదటి సం॥ లోనే గట్టిపరాదులను చేయదలచితిని." అని షణ్ముఖం చెట్టిగారు చెప్పిరి. మూడు సంవత్సరముల కాలమును మనస్సులోనుంచుకొని ప్రతిపాదనలను చేసితి మనిరి. ఈ దృష్ట్యా వీరి ప్రతిపాదనలు సమర్థనీయమని చెప్పవచ్చును.

16 డక్కన్ సంస్థానాలు

మార్చి 8 న బొంబై ప్రభుత్వంతో కలయిక

సాంగ్లీ, మార్చి 4: బొంబాయి ప్రభుత్వం మార్చి 8 తేదీన 16 దక్కను సంస్థానాలను (కొల్హాపూరు తప్ప) స్వాధీనం చేసుకుంటుంది.

(1) సాంగ్లీ (2) మిరాజ్ సీనియర్ (3) మిరాజ్ జూనియర్ (4) జాత్ (5) సావనూర్ (6) ముధోల్ (7) జమఖండి (8) రామదుర్గం (9) కురుంద్వాడ్ (10) కురుంద్వాడ్ జూనియర్ (11) ఔంధ్ (12) ఫల్టాన్ (13) భోర్ (14) సావంత్వాడీ (15) అక్కల్ కోట (16) వాడీ. సాంగ్లీ అన్నిటికంటే పెద్దది. వాడీ అన్నిటికంటే చిన్నది.

ఆయా ప్రాంతాల్లోని కలెక్టర్లు ఆయా సంస్థానాలను మార్చి 8 తేదీన స్వాధీనం చేసుకుంటారు. వీనిలో సాంగ్లీ, మిరాజ్ జూనియర్, సీనియర్, కురుంద్వాడ్ సీనియర్ సంస్థానాలపై మాత్రం నిర్వాహకాధికారి అనే ప్రత్యేకాధికారి అధికారం వహిస్తాడు. మార్చి 8 తేదీన ప్రభుత్వ భవనాలపై భారత జాతీయపతాకం ప్రతిష్ఠించబడుతుంది, బహిరంగసభలు [illegible].

కార్మికులకు బీమా సదుపాయం

సాలీనా 38 లక్షల రూపాయల గ్రాంటు

ఆర్థిక స్థాయీసంఘం నిర్ణయాలు

న్యూఢిల్లీ, మార్చి 4: ఫాక్టరీ కార్మికులకు పనిచేస్తూండగా ప్రమాదాలు జరిగినప్పుడూ, జబ్బుపడినప్పుడూ, ప్రసూతి సందర్భాల్లోనూ సహాయం చేయటానికి ప్రభుత్వం తలపెట్టిన ఇన్స్యూరెన్సు పథకం నిర్వహణకయ్యే ఖర్చులకు, సంవత్సరానికి 38 లక్షల రూపాయల గ్రాంటును ఇవ్వటానికి అంగీకరిస్తూ ఇండియా ప్రభుత్వ ఆర్థిక స్థాయి సంఘం తీర్మానించినది. ఈ గ్రాంట్లను 5 సంవత్సరాల వరకూ ఇస్తారు. ఈ పథకానికి కావలసిన ధనంలో అధికభాగాన్ని కార్మికులు, యజమానులే చెల్లిస్తారు. నిర్వహణ వ్యయంలో మూడింట రెండు వంతులను భరించటానికి ప్రభుత్వం వాగ్దానం చేయటంవల్ల ఈ గ్రాంటు ఇవ్వబడింది.

ఆర్థిక స్థాయిసంఘం ఇంకా ఈ క్రింది నిర్ణయాలను కూడా చేసింది.

1. ఇండియన్ టారిఫ్ బోర్డు కాలపరిమితి ఇంకా 3 సం॥లు పెంచబడినది.

2. అండమాన్, నికోబార్ ద్వీపాల పరిస్థితులను అభివృద్ధి చేయటానికి 10 లక్షల రూపాయలు గ్రాంటు చేయబడినది. ఆ ద్వీపాలను జపానువారు ఆక్రమించుకొన్నప్పుడు, ప్రజలు చాలా బాధపడి, [illegible] మొదలైనవన్నీ అడుగంటి పోయినవి. ఈ ధనంలో ప్రజలకు, వర్తకులకు 2 వేల లోపుగా అప్పులను ఇస్తారు. రామకృష్ణ మిషను, సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీకి చెందిన ఒకరిద్దరు ప్రజాసేవకులను కూడా అక్కడికి పంపవచ్చును.

3. దేశంలో పారిశ్రామిక శాస్త్రాలు (టెక్నికల్ సైన్సెస్) బాగా వ్యాపించే నిమిత్తం, దేశంలోవున్న ఇంజనీరింగ్, ఇతర పారిశ్రామిక శాస్త్ర విద్యాలయాలకు సహాయం చేయవలెనని ఈ సంఘం తీర్మానించింది. ఎంత గ్రాంటు ఇచ్చేదీ తరువాత నిర్ణయించబడుతుంది. ఈ పథకం వల్ల ఈ క్రింది సంస్థలకు సహాయం లభిస్తుంది:- జాదవ్‌పూర్ ఇంజనీరింగ్ కాలేజి (పశ్చిమబెంగాల్); విక్టోరియా జూబిలీ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్, బొంబాయి; కాశీ హిందూ విశ్వవిద్యాలయంలోని వివిధ శాస్త్ర కళాశాలలు, కలకత్తా విశ్వవిద్యాలయంలోని 'అప్లయిడ్ ఫిజిక్సు, రేడియో ఎలక్ట్రానిక్సు' శాఖ; విక్రమదేవ కాలేజ్ ఆంధ్రవిశ్వ విద్యాలయం; అళగప్ప చెట్టియార్ కాలేజి, మద్రాసు.

4. హిందీ సాహిత్య సమ్మేళనకు ఇప్పుడొక్క 5 లక్షలూ, ప్రతియేటా 40 వేలూ ఇస్తారు. ఈ సంఘం 1910 సం॥ నుంచి దేవనాగరీ లిపిలో హిందీని ప్రచారం చేస్తున్నది.

వివిధదేశాలలో గోధుమపంటస్థితి

లండన్, మార్చి 4: ప్రపంచంలో గోధుమపరిస్థితి చాలవరకు చక్కబడుతోందని బ్రిటిష్ ధాన్యరక్షక నిపుణులు నేడు అంచనా వేశారు. ప్రపంచమంతా గోధుమ కొరత విపరీతమౌతుందని భయపెట్టిన అంతర్జాతీయోద్యోగుల మాటలకు విరుద్ధంగా ప్రతిదేశపు మార్కెట్‌లోనూ గోధుమసంచులు ఎగుమతి కెదురుచూస్తున్నాయి. ఈ ఋతువులో మెక్సికో, కెనడా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, రష్యా దేశాలనుండి ఎగుమతికిసిద్ధంగావున్న అదనపు గోధుమ 370 లక్షల టన్నులుంది (క్రిందటిఋతువులో 250 లక్షలు మాత్రమే)

అయితే ఎగుమతిచేసే దేశాలు ముఖ్యంగా అర్జెంటీనా ధరలు బాగా అధికం చేసినవి. కాని దిగుమతిదేశాలు ఆధరలు చెల్లించటానికి అశక్తంగావున్నాయి. మార్షల్ పథక సహాయంలేంచే అవన్నీమాత్రం ధరలు చెల్లించలేని స్థితిలో కొన్ని దిగుమతిదేశాలున్నవి.

బ్రిటిష్ గోధుమపరిరక్షకప్రభుత్వం విపరీతధరలిచ్చి ఏడాదికి కావలసినంతా అర్జెంటీనా జొన్నను, ఆస్ట్రేలియా గోధుమనుకొని నష్టపోవటాన్ని గూర్చి బాగా ఖండిస్తున్నారు. వచ్చే ఋతువులో పిటి ధర బాగా పడిపోతుందని వీరి అంచనా.

గౌటిమాలా ప్రభుత్వం బ్రిటిష్ హండూరాస్ వివాదము

అంతర్జాతీయ న్యాయసభకు పిర్యాదు

సాన్‌సాల్వడారు, మార్చి 5: గౌటిమాలా ప్రభుత్వము బ్రిటిష్ హండూరాస్ ప్రభుత్వమును ధిక్కరించుచున్నది. బ్రిటిష్ హండూరాస్ ముఖ్యపట్టణమైన బెలైజు నగరములోనికి బ్రిటిష్ సేనలు దింపబడెను. ఈ విధముగా బ్రిటిష్‌వారు తమ సేనలను అచట దింపుట గౌటిమాలా ప్రభుత్వమునకు కటకటగా నున్నది. అది వారికి కోపకారణముగానున్నది. గౌటిమాలా ప్రజాప్రతినిధుల శాసనసభలో తీర్మానములు ప్రతిపాదింపబడెను. బ్రిటిష్ సరకులకు నూటికి 200 చొప్పున సుంకములను విధించవలెననియు, బ్రిటనుతో గౌటిమాలా ప్రభుత్వ సంబంధములు విరగొట్టుకోవలెననియు రెండు తీర్మానములు ప్రతిపాదింపబడెను. తీర్మానము బోగోటాసభలో చేయబడునని ఊహించుచున్నారు. కాలనీలపై వివాదమైన హక్కులు అధికారములు ఉండరాదనెడు విషయమై బోగోటాసభలో ప్రతిపాదింపబడగల తీర్మానమును వెనిజులా ప్రభుత్వము బలపరచగలదని తెలియుచున్నది. దక్షిణ అమెరికాలో వెనిజులా గయానా అచటనున్న బ్రిటిష్‌గయానాకు సరిహద్దుగా రాజ్యంగా నున్నది. గౌటిమాలా - బ్రిటిష్‌హండురాసులు సంధిసేయబడిన వివాదమును సామరస్యంగా పరిష్కరించవచ్చునని వెనిజులా ప్రభుత్వము చెప్పుచున్నది.

గౌటిమాలా ప్రభుత్వ మంత్రివర్గమునందు కొన్ని మార్పులు వచ్చునని తెలియుచున్నది. ప్రభుత్వమంత్రివర్గము మారినప్పటికి బ్రిటిష్‌హండురాస్ దీవులపై గౌటిమాలా ప్రభుత్వము తనకు హక్కులు అధికారములు కలవనెడివాదన విడిచిపెట్టబడదు. బ్రిటిషు హండూరాస్ ముఖ్యపట్టణమున్న రేవు అయిన బిలైజ్ పట్టణమును ఆక్రమించుకొని వశపరచుకోవలెనని గౌటిమాలా ప్రజలలో నూటికి 10 మంది [illegible] ఎక్కువ కోరుటలేదని యూరోపియన్ రాయబారులు అంచనా వేయుచున్నారు. గత 6 నెలలనుండియు అనేకరాజీపద్ధతులను గౌటిమాలా ప్రభుత్వమునకు బ్రిటిషు హండూరాస్ ప్రభుత్వము సూచించియుండెననియు, వాటన్నిటిని గౌటిమాలా ప్రభుత్వము తిరస్కరించెననియు ఇచటి బ్రిటిషు రాయబారవర్గ కార్యాలయాధికారులు తెలియజేయుచున్నారు. గౌటిమాలా విదేశాంగమంత్రి కొన్ని వారాలకు అచటి బ్రిటిషు రాయబారికి దర్శనమే యివ్వలేదు. రెండు బ్రిటిషు యుద్ధనావలు బిలైజ్ రేవుకు చేరినవి. ఇందుకు గౌటిమాలా అధిక్షేపిస్తు బ్రిటిషువారికి వ్రాసినది. అందుకు బ్రిటిషు ప్రభుత్వమిచ్చిన జవాబును నిన్న గౌటిమాలా ప్రభుత్వానికి అచటి బ్రిటిషు రాయబారి అందజేసెను. బ్రిటిష్ యుద్ధనావలమీద పంపబడిన బ్రిటిష్‌పటాలములు అచట కందకములు త్రవ్వుకొని కీలకస్థానముల మకాము వేసియున్నది.

హేగ్ నగరములో నున్న అంతర్జాతీయ న్యాయసభవారు యీ వివాదమును విచారణ చేయగలందులకు వ్యవహారములను నివేదించుటకు బ్రిటను సంసిద్ధముగా నున్నదని గౌటిమాలా ప్రభుత్వానికి బ్రిటను తెలియజేసినది. బ్రిటిష్ హండూరాసు దీవులమీద బ్రిటిష్‌వారికి గల సర్వాధికార స్వాతంత్ర్యమును గూర్చి గౌటిమాలా ప్రభుత్వము తగాదాచేయుచున్నది. గనుక హేగ్ కోర్టువారు విచారణచేసి తీర్పు చెప్పవలెనని బ్రిటను కోరదలంచినది. హండూరాసు దీవులు గత 100 సంవత్సరముల నుండియూ బ్రిటిష్‌వారిపై యున్నది.

బ్రిటిష్ యుద్ధనావలు అచటికి వచ్చుట గౌటిమాలా ప్రభుత్వమును తృణీకరించుచు బెదరించుటవలె నున్నదని గౌటిమాలా ప్రభుత్వం అధిక్షేపిస్తు ఒక ఉత్తరమును బ్రిటనుకు వ్రాసెను. ఈ అధిక్షేపణ ఉత్తరమున్నూ ఇదివరకు బ్రిటను వ్రాసిన జవాబున్నూ నేడు లండనులోని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయము వెల్లడించెను.

గోల్డుకోస్టు ప్రజా సంక్షోభం

అక్రా (గోల్డుకోస్టు) మార్చి 4: పశ్చిమ ఆఫ్రికాలో బ్రిటిష్‌వారి వలసరాజ్యముగా నున్న గోల్డుకోస్టు రాజ్యమునకు ముఖ్యపట్టణమైన అక్రాలో గత వారాంతమున జనులపై పోలీసులు తుపాకులు కాల్చుట చూచిన ప్రజలు చెలరేగి షాపులు లూటీచేసి తగులబెట్టుటయున్నూ జరిగెను. 14 మంది మరణించిరి 142 మంది గాయపడిరి

గత సంగ్రామంలో సైనికులుగా పనిచేసిన ఆఫ్రికాజాతి వారు (గోల్డు ఆఫ్రికన సైనికులు), తమకు యీ కరవు కాలములో ఖర్చు ఎక్కువగా నున్నదని విన్నవించుకొనుటకును, తమ కష్టములను గూర్చి మొరపెట్టుకొనుటకును అచటి బ్రిటిష్ గవర్నరగు సర్ గెరాల్డు క్రీజీగారి కార్యాలయమునకు ఒక పెద్దఊరేగింపుగా వెళ్లిరి. వీరు పడవలసిన [illegible] స్థానముగాక మరొక స్థానముగా [illegible] వారిని మరలి [illegible] పోలీసు దళము [illegible] పోలీసువరసులు వారిపై తుపాకులు కాల్చెను. ఈ కారణమున ప్రజలు చెలరేగిరి నగరములో చాలా సంక్షోభము జరిగెను.

[illegible] రాష్ట్రములోని "అకాంతి" అనే స్వదేశ సంస్థానమునకు ప్రభువైన "తుంఫో-సర్-ఓసీ-అగియూన్-ప్రెంపే" గారు నిన్న [illegible] సమావేశములో [illegible] ప్రజలు [illegible] గా వుండవలెనని ప్రబోధించిరి.

లండనులో నున్న పశ్చిమాఫ్రికా విద్యార్థి సంఘమువారు పశ్చిమాఫ్రికా జాతీయ కార్యవర్గమువారును నేడు లండనులో సభచేసి గోల్డుకోస్టు రాజ్యానికి వెంటనే ప్రజాస్వామిక పరిపాలనము ఇయ్యవలెనని [illegible] బ్రిటిషు గవర్నరగు సర్ గెరాల్డు క్రీజీగారిని ఇంగ్లండుకు పిలిపించివేయవలెనని కోరుచు తీర్మానించిరి.

మధ్య భారతసంస్థానాల ఐక్యత

ప్రాంతీయకౌన్సిల్ తీర్మానం

ఉజ్జయిని, మార్చి 4: "మధ్యభారత సంస్థానములన్నీ కలిసి ఒకే సంస్థానంగా ఏర్పడవలసిన ఆవశ్యకత"ను గూర్చి చెబుతూ నేడు జరిగిన మధ్యభారత ప్రాంతీయ కౌన్సిల్ సమావేశం ఒకతీర్మానం చేసింది. గ్వాలియర్, ఇండూరు, భోపాల్, బుందేల్‌ఖండ్ సంస్థానాలేగాక ఇంకా అనేక చిన్న చిన్నవి కూడా కలిసి బలపడవలెనని తీర్మానం ఉద్ఘాటిస్తోంది. ప్రజాస్వామ్య సూత్రాల క్రిందనే [illegible] సంస్థానం [illegible] బలపడవలెనని కూడా తీర్మానం ఆశిస్తోంది

నిన్నటి సమావేశంలో డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఉపన్యసిస్తూ, ఐక్యమధ్యభారత త్వరగా ఏర్పడాలని అన్నారు. అనేక సంస్థానాలలో నరేంద్రులు బాధ్యతాయుత ప్రభుత్వాలను స్థాపించినప్పటికీ, కాలగమనవేగాన్ని గుర్తించని హైదరాబాద్, తూర్పుపంజాబ్ సంస్థానాధీశులు [illegible] వదలిపెట్టలేదని, ఇక వారు కూడా ప్రజావాణికి లొంగిపోవలసిన సమయం వచ్చిందని అన్నారు.

భోపాల్ కూడా మధ్యభారతసంస్థానంలో చేరక విడిగా [illegible] పట్టాభిగారు [illegible] ఢిల్లీలో జరుగుతున్న నైజామ్ ఇండియా ప్రభుత్వాల సంప్రదింపులు జయప్రదంగా ముగింపబడుటకు సందేహమేమీ లేదని ఆయన తన కోరికను వెలిబుచ్చారు.

పశ్చిమ యూరోపు రాజ్యాల సహాఖ్య

బ్రస్సెల్సు, మార్చి 4: పాశ్చాత్య యూరోపియను సమితిని నిర్మించడం విషయమై చర్చలు జరపడానికిగాను బెల్జియం ప్రధాని పాల్ హెన్రీ స్పాక్ అధ్యక్షతన ఇక్కడ బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, నెదర్లాండ్సు, లగ్జెంబర్గ్ దేశాల ప్రతినిధుల సమావేశం ప్రారంభమైనది. ఒకగంట సేపు సమావేశం జరిగిన తరువాత సభ రేపటికి వాయిదా వేయబడింది.

నేటిసమావేశంలో బెనెలక్సు దేశాలు (బెల్జియం, నెదర్లాండ్సు, లక్సెంబర్గ్) ఒక చిత్తు ఒడంబడికను ప్రతిపాదించినవి. డన్‌కర్కులో ఇంగ్లాండు ఫ్రాన్సులు చేసుకున్న ఒడంబడిక, ఇటీవల అమెరికా దేశాలు చేసుకున్న పరస్పర సహాయ ఒడంబడిక ఈ రెంటిలో కూడా ఏర్పరచినంత సన్నిహితమైన గాఢసంబంధాలను ఈపంచ పశ్చిమదేశాలమధ్య ఏర్పరచవలెనన్న ఉద్దేశ్యంతో ఈ చిత్తు ఒడంబడిక రచించబడినది. "ఒడంబడిక ముసాయిదాను పరిశీలించినమీదట మూలసూత్రాల విషయమై ఐదుదేశాల ప్రతినిధులకు ఏకాభిప్రాయం ఉన్నదని విస్పష్టమైంది" అని నేటి సమావేశానంతరం ఒక ప్రకటన చేయబడింది. యీ ఐదుదేశాల నాణ్యములయొక్కయు పరస్పర మారకపు రేట్లను ఇప్పటినుంచే [illegible] బంగారముతో మారకపు రేట్లను మాత్రం మార్చవలెనని ఒక ప్రతిపాదన జరిగినట్లు తెలుస్తున్నది.

బ్రిటన్, ఫ్రాన్సు విదేశీక మంత్రుల సందేశం

లండన్, మార్చి 4: డన్‌కర్కు ఒడంబడిక వార్షికోత్సవసందర్భాన, బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్, ఫ్రెంచి విదేశాంగమంత్రి బిడాల్టు ఈ సందేశం పంపారు:—

యూరపు శాంతిభద్రతల రక్షణలో మున్ముందు ఈ ఒడంబడిక చాలా ప్రధాన పాత్ర వహించగలదు. పశ్చిమాన మన పొరుగున ఉన్న మిగతా దేశాలకు కూడా ఈ ఒడంబడికను వర్తింపజేయవలెనని మనం [illegible] నిర్మించబోతున్న పశ్చిమ యూరప్ [illegible] సమితి [illegible] సాధించడానికి సాధనప్రాయం కాగలదని విశ్వసిస్తున్నాము."

కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుల అరెస్టు

బెజవాడ, మార్చి 5: నేడు కృష్ణాజిల్లా పోలీసులు జిల్లా అంతటా కమ్యూనిస్టులలో ముఖ్యులను అరెస్టు చేయుచున్నారు. నేడు ప్రాతఃకాలము జిల్లాపోలీసు సూపరింటెండెంటు ఎన్. అప్పల నరసయ్యనాయుడు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు [illegible] రెండు లారీలనిండా బలహార్ స్పెషల్ పోలీసులతో కమ్యూనిస్టు దినపత్రిక 'ప్రజాశక్తి' కార్యాలయమును ముట్టడించి [illegible] ప్రజాశక్తి [illegible] గోపాలకృష్ణ అనే ఆయనను అరెస్టు చేసిరి. ఈయన నిజాం సంస్థానము నుండి బహిష్కృతుడై [illegible] 'ప్రజాశక్తి' కార్యాలయములో కొన్ని కాగితములు స్వాధీనము చేసికొనిరి. జిల్లా మొత్తం మీద కమ్యూనిస్టులను అరెస్టు చేయుటలో, చల్లపల్లి, గుడివాడలలో ఇప్పటికి 20 మందిని అరెస్టుచేసి ఏలూరు పంపిరి. ఈ అరెస్టులు ప్రజారక్షణ చట్టము ప్రకారము జరిగినవి.

[illegible] సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సాహు, [illegible] పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. కె. రాజారావు నిన్నకూడ 11 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేసినట్లు [illegible] పెలమర్రి గ్రామ [illegible] కాంగ్రెసు కార్యకర్తలను [illegible] వారివద్దనుండి తుపాకులు 4 [illegible] స్వాధీనము చేసికొన్నట్లును తెలిసింది. [illegible] నిజాం సరిహద్దునా వున్నది.

చెన్నపట్నం కమ్యూనిస్టుల అరెస్టులు

చెన్నపురి, మార్చి 5: కమ్యూనిస్టు దళాలను కాంతిసేనను చెన్నరాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన తర్వాత నిన్న సాయంకాలం చెన్నపురి పోలీసులు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం, రాష్ట్ర కార్మిక సంఘ సమితి కార్యాలయం, మదరాసు కార్మిక సంఘం, మదరాసు విద్యార్థి సంఘం, ముద్రణాలయ కార్మికుల సంఘ కార్యాలయమును, జనశక్తి అను తమిళ వారపత్రిక కార్యాలయాలను సోదా చేశారు. త్యాగరాయనగరంలో శ్రీ దర్శి చెంచయ్య [illegible] గార్ల గృహాలను కూడా సోదా చేశారు. మొత్తం 17 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేశారు. చెంచయ్యగారి ఇళ్లలోను, పైసంస్థల కార్యాలయాల్లోను కొన్ని గ్రంథాలు, పత్రికలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఆర్. ఎస్. ఎస్. ఖైదీల విడుదల

ప్రభుత్వంవారు ఇటీవల నిర్బంధించిన మొత్తం 189 ఆర్. ఎస్. ఎస్. వారిలో 82 మందిని, 13 ముస్లిం నేషనల్ గార్డ్సు వారిని, విడుదలచేస్తూ ఉత్తరువుచేసిరి.

ఇకమీద ఆసంస్థతో సంబంధం మానుకొనేట్లు వాగ్దానం చేసినకారణమున వారిని విడుదలచేస్తూ ప్రభుత్వం ఉత్తరువు చేసినది.

అనంతపూరు: సయ్యద్ అబ్దుల్ కరీం (ముస్లిం నేషనల్ గార్డ్సు)

కడప: జే. వి. సుబ్రహ్మణ్యం (ఆర్. యస్. యస్.)

తూర్పు గోదావరి: (ఆర్. యస్. యస్. వారు) మాతుల సూర్యప్రకాశరావు, వి. నారాయణరావు, విశ్వనాథ శర్మ, జి. శ్రీరామలింగేశ్వరరావు, వి. వీరభద్రరావు, యం. సూర్యనారాయణ.

పశ్చిమ గోదావరి: (ఆర్. యస్. యస్. వారు) డి. ఆర్. సుబ్రహ్మణ్యం, జి. వెంకటేశ్వరులు, కే. రామకృష్ణరావు, యం. వెంకటకృష్ణయ్య, జే. పురుషోత్తం, వై. కేశవరావు, యం. వెంకట్రాజు, కే. సూర్యనారాయణ, వి. రామమూర్తి, బి. ఎర్రయ్య, టి. వి. చలపతిరావు, యస్. సుబ్బరావు, కే. సరిపిశెట్టి, టి. సత్యనారాయణరావు.

కృష్ణా: వై. వెంకటసుబ్రహ్మణ్యం, ఓ. వెంకటాచలపతిరావు, కే. పురుషోత్తం, కే. సుబ్బరావు, జి. అంకయ్య, కే సుందరయ్య, జి వెంకటరామరావు, [illegible], కే. వీరభద్రయ్య, యస్. రామమూర్తి, [illegible] సూర్యనారాయణ, వై. రాఘవనరసింహదీక్షితులు, పి. రాధాకృష్ణమూర్తి, జి. వీరరాజు, పి వెంకటసుబ్బారావు, జి. రామమోహనరావు, బి. రామానంద[illegible], ఎం ఎల్లమందయ్య, జి. నాగేశ్వరరావు, పి వెంకటనారాయణరెడ్డి, యం. శ్రీరామమూర్తి, డి. సదాశివరావు

నెల్లూరు:— వి. రాజగోపాలరావు, కే రామస్వామిరావు, తంబు నారాయణ, టి లక్ష్మయ్య, ఆర్. వెంకటేశ్వరులు, దామపల్లి రామయ్య, వై. సాంబశివరావు, కే. రాజారామ్, డి. జానకిరామయ్య, కె సూర్యనారాయణ[illegible], కె రామచంద్రరావు, సి [illegible] జగోపాలరావు, బి. జానకిరామ చెట్టి, ఎ. కృష్ణయ్య, పోలిశెట్టి సుబ్రహ్మణ్యం, పి రామారావు, ఎస్ ఎన్ కృష్ణమూర్తి, డి శ్రీనివాసరావు.

శ్రీకిరణశంకరరాయ్

ప. బెంగాల్ మంత్రిగా నియామకం

కలకత్తా, మార్చి 4: శ్రీ కిరణశంకర రాయ్‌గారు ప. బెంగాల్ మంత్రిగా నియమించబడిరి. నేటి సాయంకాలము ఆయన ప్రమాణము స్వీకరించెను. వీరితో కలిసి ప. బెంగాల్ ప్రభుత్వములో 13 గురు మంత్రులున్నారు. రాయ్‌గారు హోంశాఖ మంత్రిగానుందురని తెలియుచున్నది. పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో సభ్యత్వమునకు కాంగ్రెసు పార్టీ నాయకత్వమునకు రాజీనామా నిచ్చిరని తెలియుచున్నది. తూర్పు బెంగాల్ శాసనసభ్యత్వమునకు గూడ ఆయన రాజీనామా నిచ్చెను. అ. ప్రె.

శత్రుస్థావరాలపై విమానదాడులు

కాశ్మీర్ యుద్ధగమనం

న్యూఢిల్లీ, మార్చి 4: శత్రుస్థావరాలపైన, సైన్యవాహికలపైన నిన్న భారత విమానదళం పెద్దయెత్తున దాడులు జరిపిందనీ దాడులు జయప్రదంగా ముగిసినవనీ నేటిరాత్రి రక్షణశాఖ ఒకప్రకటన చేసింది. ఝాంగర్ చుట్టూవున్న 8 శత్రువాహికలు ధ్వంసం అయినవి. నౌషేరాకు పశ్చిమంగా వున్న దుండగీండ్ర రహస్యస్థలాలపై కూడా మన విమానాలు సూటిదాడులు జరిపాయి.

భీంబర్‌కు తూర్పుగా ఒకచోట, పలందరికి దాపుగా ఒకచోట మన విమానాలకు విమాన విధ్వంసక ఫిరంగుల బారు ఎక్కువయింది. కాని ఒక్క విమానమూ చెక్కుచెదరకుండా తిరిగివచ్చాయి. ఝాంగర్ నగరానికి మన విమానాలు [illegible] బాగా చేస్తున్నాయి. అన్నిరంగాలలోనూ భారత గస్తీదళాలు జాగ్రత్తగా మెలగుతున్నాయి

చైనాకు మిలిటరీ సహాయం అవశ్యకత

జనరల్ వెడ్‌మెయర్ హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 4: ప్రపంచంలో కమ్యూనిజమ్ వ్యాప్తిని అరికట్టటానికి అమెరికా గనుక తక్షణమే చర్యలు తీసుకోకపోయినట్లయితే, ఈ [illegible] అమెరికా ప్రజలు [illegible] తరంలో పరిహారం చెల్లించవలసిన పరిస్థితి అనివార్యమౌతుందని జనరల్ ఆల్బర్ట్ వెడ్‌మెయర్ అమెరికా శాసనసభ విదేశాంగ వ్యవహార సంఘం ఎదుట ఉపన్యసిస్తూ తీవ్రమైన హెచ్చరిక చేశాడు. వెడ్‌మెయర్ చైనాలో వెనక అమెరికా సేనలకు సేనాధిపతిగా వ్యవహరించాడు. చైనాకు 57 కోట్ల డాలర్ల ధన సహాయం చెయ్యాలని అమెరికా ప్రభుత్వం కావించిన ప్రతిపాదనను బలపరుస్తూ వెడ్‌మెయర్ పైవిధంగా ఉపన్యసించాడు. చైనాకు ఆర్థికంగా సహాయంచేస్తే చాలదనీ, మిలిటరీ సహాయం కూడా చేయడం అవసరమనీ ఆయన అన్నాడు.

విమాన శాఖమీద 17 కోట్ల వ్యయం

పార్లమెంటు చర్చలో బ్రిటిష్ మంత్రి ప్రకటన

లండన్, మార్చి 4: వచ్చే ఆర్థిక సంవత్సరంలో వైమానికశాఖమీద పెట్టదలచిన వ్యయంపై పార్లమెంటులో చర్చను ఉపక్రమిస్తూ, బ్రిటిష్ వైమానిక శాఖా మంత్రి ఆర్థర్ హెండర్సన్ ఇలా అన్నాడు: "మరొకసారి దురాక్రమణకు దిగితే, వెంటనే తగిన శాస్తి జరుగుతుంది శత్రుపక్షానికి తెలిసివచ్చేట్లు చెయ్యాలి. ఆపద నెత్తిమీదవచ్చి పడినతరువాత దానిని ఎదుర్కోవడానికి ఏర్పాట్లు ప్రారంభించడం కంటే, ఆపద అసలు రాకుండా చేసుకోవడమే మంచిది. అనుదినమూ విజ్ఞానం అభివృద్ధియై క్రొత్త క్రొత్త పరికరాలనేకం నిర్మించబడుతున్నాయి. ఈ విషయంలో పాత నమూనాల ఉత్పత్తికి అధికవ్యయంచేయడం నేరతుల్యం." విమానశాఖమీద, వచ్చే సంవత్సరం 17 కోట్లు పౌన్లు వెచ్చించబడుతుంది; అంటే జరుగుతున్న సంవత్సరంలో కన్న వచ్చేసంవత్సరం 4 కోట్ల 10 లక్షల పౌన్లు ఎక్కువవ్యయం పెట్టబడుతుంది

కెనడాలోనికి కమ్యూనిస్టులు ప్రవేశింపరాదు

అటవా, మార్చి 4: కెనడాలోనికి కమ్యూనిస్టుల ప్రవేశమును నిషేధించవలెనని కెనడా ప్రభుత్వము నిర్ణయించెనని తెలియుచున్నది.

మదరాసు:— జి. దాసు, శ్రీమాన్ గ్రామణి, యం. అప్పాదురై నాయకర్, కే జయరామనాయుడు, ఆర్. జయవేలు మొదలియార్, డి కోదండరామరెడ్డియార్, పి. ఆర్. సుబ్బరాయలునాయుడు, పొ. వి. కృష్ణారావు.

ఆర్థిక మంత్రి సంసిద్ధతి

[1-వ పేజీ తరువాయి]

దాదాపు ముప్పావుగంట మాట్లాడారు. ద్రవ్యోల్బణం ఉన్నంతకాలం ఆదాయాన్ని వృద్ధిపరచుకొని ఖర్చును తగ్గించుకోవడం చాలా అవసరం అనీ, అందుచేతనే తాను మిగులు బడ్జెట్ను తయారుచేయ తాపత్రయపడితినీ 1947-48 అంచనాలవల్ల దేశ ఆర్థికవ్యవస్థకు చాలా అపాయం జరిగిందనీ పోయినవిశ్వాసాన్ని తిరిగి కలిగించడం అత్యవసరమనీ దృష్టితోనే తాను ఈ అంచనాలను తయారుచేసినానని ఆర్థిక మంత్రి వివరించారు.

ఆయవ్యయ అంచనాలను తయారుచేయటంలో తా నెదుర్కొనవలసిన వివిధ సమస్యలను వివరించుచు శ్రీ షణ్ముఖం చెట్టిగారిలా ప్రసంగించారు:

దాదాపు గత 8 సంవత్సరాలుగా మనకు తరచు లోటు వచ్చింది. గత అయిదారు సంవత్సరాలుగా ద్రవ్య చలామణి విపరీతమైపోయింది. అంతేగాదు గత సంవత్సరపు ఆయవ్యయ అంచనాలవల్ల దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బతినిపోయింది. పరిశ్రమలకు పెట్టుబడిదారులకు ప్రభుత్వంలో విశ్వాసం తగ్గిపోయింది. ప్రపంచ పరిస్థితులు బహుచంచలంగానూ, ... అస్థిరంగానూ ఉన్నవి. ఈవిధంగా అనేక సమస్యల నెదుర్కొంటూ నేను ప్రతిపాదనలను తయారుచేయవలసి వచ్చింది. బడ్జెట్లో విపరీతమైన లోటు ఏర్పడింది. ఇది ఇలా ఉండగా ... కూడా తగ్గించవలసివచ్చింది. లోటును భర్తీచేయడం పన్నులను తగ్గించడం పరస్పర విరుద్ధములు. రెంటినీ సమన్వయం చేయవలసివచ్చింది. అధిక చలామణి సమస్య ...

ఒకరు: పాపం భాభా (వాణిజ్యశాఖ మంత్రి భాభా బ్రహ్మచారి)

ఈ పరిహాసాన్ని సాగనిస్తూ కొత్తపన్నులను విధించడంలో పేదవారి జోలికిపోకుండా ఉండాలని తాను ప్రయత్నించానని ఆర్థికమంత్రి ప్రకటించారు.

ప్రభుత్వ పన్నుల విధానంపై విమర్శ

(1-వ పేజీ తరువాయి)

"ఈ బడ్జెట్ చర్చ సందర్భంలో మన ఆర్థిక పరిస్థితులు కొన్ని ఎట్లా వున్నవో తెలుసుకోగోరుతున్నాను. పాకిస్థాన్లో చేసుకున్న యథాతథపు ఒడంబడిక రద్దు కావటంవల్ల ఆదేశం విదేశంగా భావించి ఎగుమతి దిగుమతులపై సుంకాలు విధించటానికి నిశ్చయమైనది. వాటివల్ల మనకు ఎంత ఆదాయం వచ్చేదీ తెలియాలి. పెట్టుబడిలో కలిపిన అదనపు ధనంమీద పన్ను (కాపిటల్ గెయిన్స్టాక్సు)వల్ల లక్ష కోట్లు ఆదాయం వస్తుందని వెంకటి ఆర్థికమంత్రి తెలియచేశాడు దానిమీద మంచేమయినా వస్తున్నదా? అమెరికా గోధుమధర తగ్గినందువల్ల, ఆహారపదార్థాలకొనే ఖర్చు తగ్గుతుందని ఆశిసునా, ...

ఈ చర్చలకు ఆర్థికమంత్రిగారు జవాబిచ్చినతర్వాత (వేరే ప్రకటించబడ్డది) సమావేశం రేపటికి వాయిదా పడ్డది. రేపటి సమావేశంలో బడ్జెట్లోని గ్రాంట్లు సంబంధమైన అంశాలను చర్చిస్తారు.

పోలక్ వివరణ

[1-వ పేజీ తరువాయి]

మును యేర్పరచెను. ... ఉన్నప్పటికి అందరు కలసి పనిచేయగలుగుదురను నమ్మకముతో ఆయన ఈ ఆశ్రమ మేర్పరిచెను. తరువాత ఆయన తన కుటుంబమును అచ్చటికి పంపెను. కాని ట్రాన్సువాలులో ...

పత్రికను యీ సందర్భమున ... ఒప్పించుకొన్నదనటకొట్టి ... తుపాకి శక్తిగాని చేయువాడు. ... ఆత్మశక్తి యని, ... సత్యాగ్రహమని ఆయన వర్ణించుచుండువాడు.

... గొప్పకలవాడగుటవలనను, ... జీవిత పద్ధతితోను, వారి ... కారణమున వాంఛయే ఆయనను నిరాడంబర జీవితమును పట్టుటకు ప్రోత్సహించినది. గాంధిమహాత్ముడు విశ్వసనీయుడగు మిత్రుడు. ప్రేమాస్పదుడు ... దూషించెడి వారికి దురుద్దేశ్యముల నాపాదించుచుండెను."

నెహ్రూ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

కాశ్మీర్లో జనవాక్య నిర్ధారణకు పాకిస్థాన్ ఒప్పుకోకూడదట

లండన్ సిందలో జఫ్రుల్లాఖాన్ ప్రకటన: ముస్లిమేతరులసంఖ్య పెరుగుతున్నదని భయం

లండన్, మార్చి 4; "కాశ్మీర్ ఇండియాలో చేసినట్లయితే ఏడాది కాలంలో కాశ్మీర్ ముస్లిములు అల్పసంఖ్యాకులుగా మారిపోతారు. జనహత్యవల్లగాని, తరిమివేయబడటంవల్లగాని, తూర్పు పంజాబ్ నుండి ముస్లిమేతరులు ... దిగుమతి అవడం మూలమునగాని కాశ్మీర్ ముస్లిములు అల్పసంఖ్యాకులు అయిపోతారు" అని ముస్లిమ్లీగ్ ఆజాద్ కాశ్మీర్ నాయకులు నేడు లండన్లో యిచ్చిన విందు సందర్భంలో సర్ జఫ్రుల్లాఖాన్ తన భయాన్ని వెల్లడించాడు.

భద్రతాసంఘంలో కాశ్మీరు విషయంలో ... నిర్ణయములు చేసేటందుకు తాను ...

భగవంతుని ప్రార్థించవలెననీ, ... ఒక్కొక్కరుని సర్ జఫ్రుల్లా ... 20-వ శతాబ్దములో ... ప్రార్థనవిషయం ఎత్తటం అసంగతంగా కనిపించవచ్చుననీ, కాని తనకు ప్రార్థనలో గాఢవిశ్వాసం వున్నదనీ ఆయన అన్నాడు. ఆయన ఇంకా ఇట్లా అన్నాడు:

"జనవాక్య నిర్ధారణకు పాకిస్థాన్ ఒప్పుకోకూడదు. కాశ్మీరులో 100-కి 22 వంతు ... పెరిగింది. ... జనవాక్య నిర్ధారణం జరపగూడదు. భారత సేనలు కాశ్మీరుగడ్డపై వున్నంతకాలం నిష్పక్షపాతంగా నిర్ధారణం జరగటానికి అవకాశం లేదు. కనుక ముందు భారతసేనలు ఖాళీచేసి వెళ్లిపోవాలి. భద్రతా పాలనం ... నిజంగా సేనలవసరమైతే అంతర్జాతీయ నిష్పక్షపాత సైన్యాలుండాలి; తటస్థ పరిపాలన అమలుజరపాలి. ... నిర్ధారణం ఏర్పాటు చెయ్యగలుగుతాము. అప్పుడుకూడా నిర్ధారణంలో ప్రజలు ఇండియాకు అనుకూలంగా నిర్ణయం చేసినట్లయితే, ఆనిర్ణయం అవివేకమైనదైనప్పటికీ పాకిస్థాన్ అంగీకరించితీరుతుంది.

ప్రార్థనలో తనకుగల విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ "సేనలు చేయలేని పని, ... చేయలేని పని ప్రార్థన చేయగలదు. మీరు మీ ప్రజలకు వేల మైళ్ల దూరంలో వున్నారు. కనుక మీరు చేయదగిన గొప్ప సాయం అల్లాను ప్రార్థించటమే" అని పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లాఖాన్ అన్నాడు.

సభకు హాజరు కావటానికి ఇంగ్లండు మూలమూలలనుండి ముస్లిములు ఆతురతతో వచ్చారు.

పరిమితమైన ఒడంబడికకు అభ్యంతరం లేదు"

రష్యాకు ఫిన్లెండు సమాధానం

హెల్సింకీ, మార్చి 4: ఫిన్లెండుకు, రష్యాతో పరిమితమైన పరస్పర సహాయ ఒడంబడిక ఒకటి చేసుకోడానికి అభ్యంతరమేమీ లేదనీ, కాని రుమేనియా, హంగరీలతో రష్యా చేసుకున్న ఒడంబడికను తాము నమూనాగా తీసుకోవడానికి అంగీకరించజాలమనీ, ఫిన్లెండు అధ్యక్షుడు జుహో కె. పాసికివీ శనివారం నాడు రష్యా ...

పట్టణ వార్తలు.

విద్యాలయాల్లో పతాక వందనం

చెన్నపురి, మార్చి 8: చెన్నరాష్ట్రంలోని విద్యాలయాలలో ప్రతిదాన్ని గోడలకొక సారి చొప్పున జాతీయ పతాకవందనం చేయించవలసిందని ఉత్తరువు చేయవలసిందిగా ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టరుకు ఆజ్ఞాపించింది.

ఉపాధ్యాయులు రాజకీయాల్లో పాల్గొనరాదని నిషేధం

చెన్నపురి, మార్చి 4: ఎన్నికల ప్రచారములోతప్ప ఇతర విషయాలలో రాజకీయ పక్షాలలో చేరి రాజకీయాలలో పాల్గొనవచ్చునని ఉపాధ్యాయులకు కిందటలో అవకాశం ఇవ్వబడింది. ఈ అవకాశాన్ని రద్దు పరుస్తూ ప్రభుత్వం వుత్తరువు చేసింది.

కాలేజీలు

ప్రభుత్వంవారి సహాయాన్ని పొందుచున్న ప్రయివేటు కాలేజీలను గూర్చి పలవో సంఘాలను నియమించాలని, ఆ సంఘాలకు విద్యార్థులను చేర్చుకొనటం, వసతి విషయాలు నిర్ణయించుట మొదలగు వనులు ... ప్రభుత్వ వారు ఉత్తరువు చేసిరి.

బంగనపల్లి సంస్థానాలలోని రక్షక దళముల గురించి, వారు చెన్నరాష్ట్రంలో కలిసినప్పటి వరలు ... ప్రభుత్వంవారిని కోరుచున్నాయశాఖ మంత్రి డా॥ పి సుబ్బరాయనుగారి వద్దకు ని. వెంకట సుబ్బయ్యగారు మరి ఐదురు రాయబారం వెళ్లిరి.

దక్షిణ జిల్లాకు 9051 జేళ్ల ... ఎగుమతి ... కిమ్మనారాయణ చేయబడును ... చేసిరి.

కార్పొరేషను విద్యాశాఖాధికారి

మదరాసు కార్పొరేషను సంఘము నందు ... కమీషనరు ... కార్పొరేషను విద్యాశాఖాధికారిని నియమించిరి.

కార్పొరేషను స్టాండింగు కమిటీ ... సిఫార్సుచేసినది.

వాలాజాపేటలో సాహిత్య పరిషత్తు 7 వ వార్షికసభ ఆర్. బి. రామకృష్ణరాజుగారి అధ్యక్షతను 7 వ తేదీ సాయంత్రం జరుగును. ... వక్తలు.

ధాన్య సేకరణ

వెనుకటి వారంలో కంటె 4000 టన్నులు తగ్గెను

మదరాసు, మార్చి 5: ఫిబ్రవరి 28 వ తేదీతో అంతమైన వారంలో రాష్ట్రంలో సేకరించిన ధాన్యము వెనుకటి వారంలోకంటె దాదాపు 4000 టన్నులు తగ్గినది. ఈ వారమున 40699 టన్నులు మాత్రమే సేకరించబడెను. ఇంతకు ముందు వారంలో 44212 టన్నులు ధాన్యం లభ్యమైనది. ... 262420 టన్నులు. ... 21 755 టన్నులు ఉండెను.

అర్జెంటీనా ... రాష్ట్రానికి మార్చి 15 వ తేదీ వరకు దాదాపు 9 వేల టన్నుల మొక్కజొన్నలు అందునని ... 11 వేల టన్నుల మైలోగా ... ఉన్నది.

ఆహారపరిస్థితి ఆలోచించుటకు కొన్ని జిల్లాకలెక్టర్ల సభ

మదరాసు, మార్చి 4: ఈ రాష్ట్ర వరకు ఆహారపరిస్థితి ... 6 వ తేదీన సెక్రటేరియటులో జరుగును. ... ఆలోచించెదరు.

జమీందారీ రద్దు చట్టం

మదరాసు, మార్చి 4: జమీందారీ రద్దు చట్టము ... ఆలోచించిరి ...

సభల - సమావేశా

కడపజిల్లా, పొద్దుటూరు తాలూకా తొండలదిన్నె గ్రామంలో యీ నెల 9 నుండి ఏడు దినములు స్వాతంత్ర్య మహోత్సవము జరుగునని శ్రీ వేదాంతం లక్ష్మయ్యగారు వ్రాసిరి.

సుమ్మనిదుద్రులో ఫిబ్రవరి 29 న బ్రాంచి పోస్టు స్థాపించిరి.

కస్తూరిబా స్మారకోత్సవం

ఎనమలకుదురు, మార్చి 1: బెజవాడ తాలూకా, ఎనమలకుదురు గ్రామంలోని కస్తూరిబా కరుణా నిలయంలో యీ నెల 9 వ తేదీన సాయంత్రం కస్తూరిబా స్మారకోత్సవము జరుపబడునని శ్రీమతి కొల్లి సీతారత్నముగారు వ్రాసిరి.

గాంధీ పాఠశాల ప్రారంభోత్సవం

గంజిగుంట, మార్చి 2: ఉరవకొండ తాలూకా గంజిగుంట గ్రామంలోని గాంధీ పాఠశాల ప్రారంభోత్సవము శ్రీ నీలం సంజీవరెడ్డిగారు జరిపిరి. ఈ పాఠశాల భవనమును శ్రీ ఎల్లారెడ్డి వెంకటప్పగారు గాంధీజీపేర దానము చేసిరి.

శ్రీశైల యాత్రికులకు సదుపాయాలు

శివరాత్రి ఉత్సవం దర్శనమున శ్రీశైలం మల్లికేశ్వరస్వామివారి ... యాత్రికులకు ... ఇందుకు సహాయము చేయవలెనని డి. వి. రామమూర్తి, పాల్... వ్రాసిరి.

కీ. శే. పాయిస్వారి అమరావేశి

... మార్చి 2: ... గారి సతీమణి ... వర్ధంతి ...

మదరాసు ప్రజారాంతి రక్షణచట్టం పొడిగింపు

మదరాసు, మార్చి 3: మదరాసుప్రజారాంతి రక్షణచట్టమును 1948 మార్చి 12 వ తేదీకంటె మరొక సంవత్సరంవరకు పొడిగించినట్లు ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

నగరంలో స్త్రీలకు క్రొత్త కాలేజి

మదరాసు, మార్చి 8: శ్రీ వి. ఎల్. ఎతిరాజ్‌గారి విరాళం ... స్త్రీల కాలేజి ... ప్రారంభింపబడును ...

కార్పొరేషను పనివారి సమ్మె నోటీసు

మదరాసు, మార్చి 4: మదరాసు కార్పొరేషను పనివారిసంఘ కార్యదర్శి ... నోటీసు ...

ఉద్యోగుల మార్పు

ఎం. ఎం. ఆర్. ... జిల్లాజడ్జిగా నియమింపబడిరి.

ఎం. రత్నంగారు కర్నూలులో ... కలెక్టరుగా నియమింపబడిరి.

వి. వెంకటరత్నంగారు ... నియమింపబడిరి.

ఆర్. రాజగోపాలాచారి ... నియమింపబడిరి.

రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాల దుస్థితి

ప్రజలకు ప్రభుత్వానికి రామలింగారెడ్డిగారి హెచ్చరిక

వార్షికోత్సవంలో పెద్దల ఉపన్యాసాలు

(స్వకీయ విలేఖరి)

రాజమహేంద్రవరం, మార్చి 1: ఇచ్చటి ప్రభుత్వకళాశాల గత 50 సంవత్సరములలో ఎట్టి అభివృద్ధి చెందలేదని, భవనములు పురావస్తుశాస్త్రజ్ఞులకు తెచ్చుచున్నవని గడచిన 25 ఏండ్లలో ప్రభుత్వము ఈ కళాశాల అభివృద్ధికి 24 రూపాయలు మాత్రము ఖర్చు పెట్టినదని ఫిబ్రవరి 28 న కళాశాల వార్షికోత్సవ సందర్భములో వెల్లడి అయినది.

కళాశాల వార్షికోత్సవము, పూర్వ విద్యార్థి సమావేశము శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను జరిగెను. గాంధి మహాత్ముని మరణము కారణముగా ఈ సంవత్సరము క్రీడా, వినోదములు ఆపి వేసిరి.

ప్రకాశం పంతులుగారి అధ్యక్షతన కళాశాల ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ... ఉపన్యసించుచు, ఈ కళాశాల భవనముల ... ప్రకాశం పంతులుగారు ...

కళాశాల ప్రధానాచార్యుడు ... 25 ఏండ్లలో 24 రూపాయలు మాత్రమే ... గాంధి మహాత్ముని ...

విద్యాశాఖమంత్రి ... రామలింగారెడ్డిగారు ... కళాశాల భవనములు ... 50 సంవత్సరములనుండి ...

... ఆంధ్రరాష్ట్రము ...

పెనుగొండలో మత ద్వేషవ్యాప్తి

పోలీసుచట్టము అమలు. మరి 3 నెలలు పొడిగింపు

పెనుగొండ, ఫిబ్రవరి 28: ఈ పట్టణమున మతద్వేషవ్యాప్తి వలన ... డిసెంబరు నెల ... ఫిబ్రవరి 26 నుండి మే 26 వరకు పొడిగించడమైనది ... ప్రజలు ... జరుపవలెను.

(స్వ. వి)

టెండరు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు

వాల్తేరులోని యూనివర్సిటీ బిల్డింగుల కన్నిటకి, షెడ్యూలు కంట్రాక్టు పద్ధతిమీద సున్నం కొట్టుట, డిస్టెంపరింగు, పెయింటింగు మొదలైన పనులకు 1948 మార్చి 25 వ తేదీ గురువారము పగలు 12 గం.ల వరకు వాల్తేరులోని ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే సీలువేసిన టెండర్లు తీసికొనబడును. షెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులు మొదలైనవాటికి రిజిస్ట్రారుగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ప్రకటన

బెజవాడ మున్సిపాలిటీ

ఇందువలన ఎల్లరకు తెలియజేయునదేమనగా, 1948-49 సంవత్సరమునకు బెజవాడ మ్యూనిసిపాలిటీలోని మార్కెట్లు, కబేళా, బండ్లదొడ్డి, బస్ స్టాండు, శ్రీ స్టా [illegible] తుక్కు చెత్త పోగు చేసుకొను హక్కులు, రుసుములు వసూలు చేసుకొనుటకైన హక్కులకు శ్రీ కమీషనర్ గారిచేగాని వారిచేత పూర్ణ అధికారము పొందినవారిచేగాని ది 12-3-48 తేదీన రెండు గంటలకు బహిరంగముగా మ్యూనిసిపల్ ఆఫీసులో వేలము వేయబడును. అవసరమైనపాట దరిమిలా రోజులకు వాయిదా వేయబడును.

(2) 1948-49 సంవత్సరమునకు, మ్యూనిసిపల్ జనరల్ స్టోర్సు, స్టేషనరీ సామానులు, వగైరా సరఫరా చేయుటకు ది 16-3-48 తేదీ సాయంత్రము 4 గంటలవరకు మ్యూనిసిపల్ ఆఫీసువద్ద శ్రీ మునిసిపల్ కమీషనర్ గారివలన టెండర్లు తీసుకొనబడును.

వివరములు:— స్టేషనరీ సామానులు, అచ్చుపనులు, చిల్లర వస్తువులు, ఊలవలు, ఉప్పు, నువ్వుల తెలకపిండి, వరిగడ్డి, ఆయుర్వేద మందులు, యునానిమందులు, మూలికలు వగైరా చిల్లరసామానులు, చెత్త, పేట బండ్లకు పట్టాలు వగైరా, ఖైదీలకు భోజనము పెట్టుట.

పూర్తి వివరములు, బెజవాడ మ్యూనిసిపల్ ఆఫీసులో పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

బెజవాడ మున్సిపాల్టి ది. 2-3-1948	కె. వెంకట్రాద్రి. కమీషనర్

వేలం నోటీసు

రాజమండ్రి జిల్లా మునసబుకోర్టు

O. S. 349 of 45

రాజమండ్రి తాలూకా గోకవరము గ్రామములో యస 0-60 ట్ల భూమిలో వున్న శ్రీ "[illegible] వీరభద్రస్వామి రైసు మిల్లున్నూ" సుమారు 350 చ॥ల॥ పెంకుటి మిల్లు షెడ్డున్నూ, 200 చ॥ల॥ Tin రేకు [illegible] కొట్టు గదున్నూ, ఆఫీసు గొట్టు 2 న్నూ, పసర మిల్లులోవున్న 20 H.P. [illegible] ఆయిలు ఇంజను, అన్నరు షెల్లరు బెల్టు, చిల్లర సామానులు వగైరా తేదీ 14-3-48 తేదీని గోకవరము గ్రామములో మిల్లు ఆవరణలో మధ్యాహ్నము 12 గ॥కు బహిరంగముగా వేలము వేయబడును. [illegible] 10! [illegible] [illegible] పాటదారు [illegible] యిచ్చే [illegible] పాటసొమ్ము రాజమండ్రి జిల్లా [illegible] confirm చేసిన 2 దినములలో [illegible]. ఇతర [illegible] కోర్టులో చూడవచ్చును.

రాజమండ్రి 1-3-48	[illegible] రాజా, [illegible] & కమీషనర్

పాకిస్తాను దురాక్రమణలో పాల్గొనుచున్న ఆఫ్గనులు

అధినివేశ పార్లమెంటులో ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 3: "పాకిస్తాన పౌరులుగాక మరే దేశపు పౌరులైనను కాశ్మీరు దురాక్రమణ దార్లలో వున్నారా?" అని శ్రీ వి. జి. కేశవరావు గారు నేడు అధినివేశ పార్లమెంటులో ప్రశ్నించగా ప్రధాని పండిత నెహ్రూగారు ఈ క్రింది విధముగా చెప్పిరి:

సరిహద్దులు ఆఫ్గనిస్తాను వైపునున్న కొండజాతులవారు కొందరు దండయాత్ర చేసినవారిలో నున్నట్లు గుర్తింపబడినది. ఈ విషయము ఆఫ్గన్ ప్రభుత్వమువారి దృష్టికి తేబడినది. కరితదర్శి [illegible] వారు వాగ్దానము గావించిరి.

ఆచార్య రంగా: అమెరికన్ పౌరుల, బ్రిటిష్ పౌరులు ఈ దురాక్రమణలలో పాల్గొనుచున్నమాట వాస్తవమేనా?

ప్రధాని: ఒక అమెరికను, [illegible] అనువాడు దురాక్రమణలో పాల్గొన్నాట తథ్యము కాని జట్లన్న అమెరికన్ ప్రభుత్వము అమెరికాకు పిలిపించుకొనెను. ఇతర అమెరికనులు, ఆంగ్లేయులు ఈ దురాక్రమణలలో పాల్గొనుచున్నట్లు నాకు స్వయముగా తెలియదు.

కొంతమంది, బహుశః బ్రిటిషుపౌరులు అజ్ఞాతంగా వుండి దురాక్రమణదార్లకు సహాయము చేయుచున్నట్లు ప్రకటితమైనట్లు ఆచార్య రంగాగారు ప్రధాని దృష్టికి తీసికొనివచ్చిరి.

విభజనపూర్వము దేశరక్షణశాఖలో నుండిన ఒక చిన్న ఉద్యోగియొక్క విషయమై పృచ్ఛకుడు ప్రస్తావించుచుండి తోపునరి ప్రధాని సమాధానమొసగెను.

దురాక్రమణదార్లలో కొందరు చైనీస్‌టర్కీస్తాన్‌నుండి వచ్చినట్లు ప్రభుత్వమువారికి వార్త రాలేదని మౌలానా హజ్రత్ మోహానీగారి ప్రశ్నకు సమాధానమొసంగుచు ఇట్టివార్త వచ్చినట్లు విషయమే తమకు తెలియదని, షేక్ అబ్దుల్లా కాశ్మీరు నాయకుడని పిలువబడుచున్న షేక్ [illegible] కాశ్మీరుపై హద్దు చుట్టుప్రక్కల [illegible] అను భావము ఏర్పడెనని, ఆగడు భారతదేశం వెలుపలినుండి [illegible] సూచన జరుగుట లేదనియు ప్రథమముగ, కొన్ని మాసములక్రిందట యిట్టివ్యక్తికి ఒకడున్నట్లు యెవ్వరికీ తెలియదని మౌలానా హజ్రత్ మోహానీగారి ప్రశ్నకు సమాధానంగా ప్రధాని చెప్పెను. అ. ప్రె.

"పాకిస్తాన్ యుద్ధం వాంఛించటంలేదు"

అధినివేశ పార్లమెంటులో లియాకతాలీఖాన్ ప్రకటన

కరాచీ, మార్చి 2 "పాకిస్తాన్‌లో— [illegible] నివసిస్తున్న వాడుగాని, [illegible] నివసిస్తున్న వారుగాని— [illegible] యుద్ధం కోరడంలేదు." అని పాకిస్తాన్ రక్షణశాఖా మంత్రియున్నూ, ప్రధానియున్నూ అయిన లియాకత్ అలీఖాన్ బడ్జెట్‌మీద పాకిస్తాన్ పార్లమెంటులో ఉపన్యసిస్తూ అన్నాడు.

"[illegible] కావాలని కోరుకోవడానికి [illegible] ఏమీ [illegible] పిచ్చివాళ్ళం కాదు. పాకిస్తాన్ నిర్మాణానికి అభివృద్ధికి శాంతి [illegible] అని మేము ఎరుగుదుము. పాకిస్తానుకు సంబంధించి వా ఛలేమి [illegible] శాంతియుద్ధ [illegible] పాకిస్తాన్ [illegible].

[illegible] పాకిస్తానుపై అంతరికంగా గాని [illegible] దురాక్రమణ [illegible] తటస్థిస్తే, [illegible] కోసం [illegible] పాకిస్తాన్ [illegible] పాకిస్తాన్ [illegible] ఉద్దేశ్యం ఏ కోశానా లేదు."

భారతదేశంలోని ఫ్రెంచి భూభాగాలు

పారిస్ మార్చి 3: ఇండియాలోని ఫ్రెంచి వలసభాగాల భవిష్యత్తును రిఫరెండండ్వారా తేల్చాలనే విషయమై ఇండియా ఫ్రెంచి ప్రభుత్వాల చర్చలు ప్రారంభించాయని ఫ్రెంచి వలసశాఖ మంత్రిత్వపు ప్రభుత్వాధికారి నేడు తెలియజేశాడు. ఇంతకన్న వివరాలు తనకేమీ తెలియవనికూడా [illegible].

ఎక్కడో లోపం వున్నది

నీరసం, అతినీరసంగా కనపడుతున్నావు. ఆకలి లేదు. హుటాహుటి పనిక లేదు. మందకొడిగా వుంటావు. షేను, మంచిటానిక్కు తీసుకొనటానికి యిదే సమయం. డాక్టరు చెప్పేది శ్రేష్ఠమైనది వింకోలా.

అఖిలభారతకాంగ్రెస్ కమిటీకార్యాలయం

ఢిల్లీకి మార్పు

అలహాబాదు, మార్చి 3: అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయం అలహాబాదునుండి ఢిల్లీకి ఈనెల మధ్యకాలంలో మార్చబడుతుందని తెలుస్తోంది. కీ. శే. పండిట్ మోతీలాల్ నెహ్రూ అలహాబాదులోని తన స్వరాజ్ భవనమును దేశమునకు కానుకనిచ్చిన 1930 నుండీ కాంగ్రెస్ కార్యాలయం అక్కడేవుంటున్నది.

కార్యాలయపు క్రొత్త చిరునామా నెం. 7, జంతర్ మంతర్ రోడ్డు, న్యూఢిల్లీ.

కార్యదర్శి ప్రకటన

కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమును ఢిల్లీకి మార్చటాన్ని గూర్చి అ. భా. కాం. కాంగ్రెస్ కార్యదర్శి సాదిక్ అలీ ఈ క్రింది ప్రకటన చేశాడు.

"దేశపరిస్థితులు మారిపోయిన ఈ సందర్భంలో కాంగ్రెసు కార్యాలయమును ఢిల్లీకి మార్చటం చాల అవసరమని కొద్ది రోజులక్రిందట కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది. మోతీలాల్ నెహ్రూ అర్పించిన స్వరాజ్యభవనం గత 18 ఏళ్ల నుండీ ఎంతో చరిత్ర ప్రసిద్ధమైనది. కాంగ్రెసు స్వాతంత్ర్య సమరంలో దానిభాగం చాల ముఖ్యమైనది. ఇక్కడ అనేక ప్రధాన తీర్మానాలు చేయబడ్డాయి. రెండుసార్లు దీనిని బ్రిటిషు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. ఇప్పుడు దీనిని వదలిపెట్టడం ఎవరికీ మనస్కరించని పోయినా కర్తవ్యము, పరిస్థితులు మాకు బలవంతపెడుతున్నవి. కనుక కాంగ్రెసు కార్యాలయం అలహాబాదుకూ, అందువల్ల నాటి యున్న అలహాబాదు పౌరులకు, వీడ్కోలు ఇస్తున్నది."

న్యాయవాదుల కోరికను నిజాం హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్, మార్చి 3: సంస్థానంలో ప్రభుత్వం చూపుతున్న దమననీతికి నిరసనగా వృత్తిని విరమించిన హైదరాబాద్ న్యాయవాదులు, తమ కేసులను వ్యాజ్యాల విచారణను నిలుపుదల చేయవలసినదని నిజాం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పెట్టుకున్న విజ్ఞప్తిని త్రోసివేస్తూ, హైకోర్టు కార్యదర్శి ఈ క్రింది ప్రకటనచేశాడు.

"ఈ సమిష్టి విజ్ఞప్తి ప్రస్తుతం అమల్లో వున్న ఏ చట్టాన్ని అనుసరించి చేయబడలేదు. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో కేసులను వాయిదావేయవచ్చునని అవి సర్వథా పరిగణించే ఉత్తరువునుగానీ, లేక ఈ విజ్ఞప్తికి సంబంధించిన వ్యాజ్యాల విచారణను నిలుపుదేయవలసినదని ప్రత్యేక ఉత్తరువునుగానీ చేయవీలులేదు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టుకు ఏ అధికారాలు ఉన్నాయో వాటిని అవి అమలుపరచ గలవు. ఈ సందర్భంలో ప్రస్తుతం అమలులోవున్న ఆసాఫియా సివిల్ ప్రొసీజర్ కోడ్ 40వ సెక్షన్ను కోర్టులూ, వారి పతివాదులూ, న్యాయవాదులూ అనుసరించవలసివున్నది."

రైలుమార్గాలపక్కన మట్టిరోడ్లు

ప్రజోద్యమ విచ్ఛిత్తివల్ల రైలు, రోడ్డు రవాణా మార్గాలు దెబ్బతింటూ వుండటంవల్లా, వాటిని బాగుచేయటానికి చేసే ప్రయత్నాలకు కూడా ప్రజలు విఘాతాలు కల్పిస్తుండటంవల్లా, మార్గాంతరాలుగా, అవసరసమయాల్లో ఉపయోగపడే నిమిత్తం నిజాం ప్రభుత్వం రైలుమార్గాల పక్కన మట్టిరోడ్లు వేయటానికి ప్రారంభించింది. వరంగల్ డివిజన్ ఇంజనీరు రామస్వామి గారు పోలీసులతోనూ, కూలీలతోనూ గంగినేనివద్ద రైలుమార్గం దెబ్బతిన్న చోట వేయబడుతున్న మట్టిరోడ్డును, పరీక్షించటానికి లారీలో వెళ్ళగా, అకస్మాత్తుగా 20 మంది సాయుధులమూకలు వారిమీదపడి తుపాకులతో కాల్చినట్లు తెలుస్తున్నది. ఆ కాల్పులవల్ల 5 గురు పోలీసులు చనిపోయినారు. 6 గురు కూలీలు గాయపడ్డారు. డ్రైవరు, రామస్వామిగారు కొద్దిలో తప్పించుకున్నారు.

మధిర తాలూకాఫీసుమీద సాయుధ ప్రజలు దాడిచేసి, శేక్ పట్వారీ రికార్డులను యెత్తుకుపోయినారనీ, కస్టమ్సు ఆఫీసులను తగలబెట్టారనీ తెలుస్తున్నది.

చెన్నరాజధానిలో చేరికకు పుదుక్కోట ప్రజల అసమ్మతి

పుదుక్కోట, మార్చి 4: పుదుక్కోట సంస్థానం చెన్నరాజధానిలో చేరిపోవటంపై తమ అసమ్మతిని తెలుపుతూ, ఈ విషయం ప్రజాభిప్రాయ నిర్ధారణద్వారా నిర్ణయం కావాలని హెచ్చరిస్తూ నిన్న సాయంత్రం పుదుక్కోటలో జరిగిన అఖిలపక్ష మహాసభ తీర్మానించింది. ఈ విషయాన్ని సంస్థానశాఖా మంత్రితో చర్చించేందుకు ఢిల్లీకి ఒక రాయబార వర్గాన్ని పంపడానికి తీర్మానించింది.

టర్కీ-గ్రీసుల ప్రమాదావస్థ

అమెరికన్ సహాయం అధికంగా కావాలి

వాషింగటన్, మార్చి 3: అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్షలున్నూ, సైనిక శాఖా కార్యదర్శి జేమ్సు ఫారెస్టలున్నూ నేడు అమెరికా శాసనసభలో యిట్లు చెప్పిరి.

గ్రీసున్నూ టర్కీయున్నూ అమెరికా వల్ల ఇంకా అధిక సైనిక సహాయమును పొందలేకపోతే అవి స్వతంత్రముగా నుండజాలవు. ఆ రెండు రాజ్యములున్నూ పడటమంటే ప్రమాదస్థితి ఏర్పడినది. ఈ రెండు రాజ్యాలకు అమెరికా ప్రభుత్వము 27½ కోట్ల డాలర్ల సహాయముచేయుచున్నది. ఫిరంగులు విమానాలు మొదలైన ఆయుధములను సప్లయిచేయుటకు ఇంకా ఎక్కువ కావలెను.

గ్రీసుకు టర్కీకి యిరుగు పొరుగున వున్న రాజ్యాలు ఏకపార్టీ ప్రభుత్వంగల నియంతాధికార రాజ్యాలు. అవి గ్రీసు టర్కీలమీద తమ అధికారమును విస్తరింప జూచుచున్నవి. కాబట్టి గ్రీసుకు టర్కీకి సైనికబలమును ఆయుధబలమును వృద్ధిచేస్తే ఆ యిరుగు పొరుగు రాజ్యాలను ఎదుర్కొన గలవు. మేము మీ స్వాతంత్ర్య విషయమే మనసులోపెట్టుకొని మాట్లాడుచున్నాము.

జెకోస్లావేకియాలో కమ్యూనిస్టు విజృంభణ స్పష్టముగా కనిపించుచున్నది. గ్రీసు [illegible] గెరిల్లాల పితూరీలు పోతేనేగాని ఆర్థికంగా గ్రీసు బాగుపడదు.

గత మేమాసంలో గ్రీసుకు టర్కీకి అమెరికా ప్రభుత్వము 40 కోట్ల డాలర్లు మంజూరుచేసెను. కమ్యూనిస్టు ప్రాబల్యం గ్రీసులో విస్తరిస్తే టర్కీకి చాలా ప్రమాదావస్థ ఏర్పడుతుంది. సన్నిహిత ప్రాచ్యదేశాలలో చాలా విలువగల నూనె గనులు వగైరా వస్తువులు వున్నవి. అట్టి అమూల్యమైన ప్రాంతాలకు ముఖద్వారం టర్కీ అన్నది. టర్కీయున్నూ గ్రీసున్నూ స్వతంత్ర రాజ్యాలుగా ఉండలేకపోయినట్లయితే, యితర రాజ్యాలకు చాలా ఆశ్చర్యము కలిగించగలదు. అవిగూడా తమ స్వాతంత్ర్యమును కాపాడుకోలేవు కనుక యీ విషయాలలో మనము మనోదౌర్బల్యము చూపరాదు.

జకోస్లవేకియా సంఘటనపై లార్డ్సు సభ విమర్శ

లండన్, మార్చి 3: జకోస్లవేకియా ప్రభుత్వంలో జరిగిన మార్పును ఈ రోజు బ్రిటిష్ ప్రభువుల సభవారు దుమ్మెత్తి పోశారు. అధ్యక్షుడు హాలిఫాక్సు ప్రభువు సమావేశాన్ని ప్రారంభిస్తూ "బల్గేరియా, రుమేనియా, పోలెండ్, హంగేరీ, జకోస్లావేకియాలను మింగివేయటంలో రష్యా ఒక భయంకర విధానాన్ని ప్రదర్శించింది" అని విమర్శను సాగించాడు. అనంతరం విమర్శించిన వాళ్ళలో, జర్మనీలోని బ్రిటిష్ ఆక్రమణ ప్రాంత పాలకుడు లార్డ్ పాకెన్‌హామ్, ఎక్కువగా విమర్శించాడు "జకోస్లావేకియాలో కమ్యూనిస్టుల దుర్భాగం అచ్చంగా హిట్లరు తత్వాన్నే పోలివున్నది జకోస్లావేకియాను కబళించటానికి రష్యనులు ముందే ఎత్తు వేసుకున్నారు. ఇప్పుడు వారు ఫిన్లండును సమీపిస్తున్నారు. మన (ధనికవాదు) వ్యవస్థలన్నీ భగ్నం కావటానికి సిద్ధంగా వున్నవనీ, నాలుగవ ప్రపంచ యుద్ధం [illegible] కమ్యూనిస్టు వ్యవస్థ స్థాపింపబడునని, అందుచేత మనం దానిని వ్యాపిస్తున్నామనీ కమ్యూనిస్టులు భావిస్తున్నారు. ఈ కమ్యూనిస్టులనుండి ప్రపంచాన్ని రక్షించటానికి యుద్ధంతప్ప వేరే మార్గం ఏమున్నది?" అని పాకెన్‌హామ్ అన్నాడు.

1938-41 వరకూ బ్రిటిష్ ప్రభుత్వానికి ప్రధాన రాజకీయ సలహాదారైన లార్డ్ వాన్‌సిటార్ట్ ఈవిధంగా అన్నాడు.

"అమెరికా బలాన్ని గుర్తించక హిట్లరు ఎలా యూరపుయుద్ధాన్ని తీసుకువచ్చాడో అలాగే స్టాలిన్ కూడా ఇంకోయుద్ధానికి కారకుడవుతాడు. అమెరికాతో సహకరించటమే తం విశేషాంగ విధానంగా బ్రిటన్ స్వీకరించాలి"

న్యూయార్కు దూది

న్యూయార్కు, మార్చి 4:

మార్చి 84 00/84 00

మే 34.13/34.17 జూలై 33.35/33 35 అక్టోబరు 30.30/30.30 డిసెంబరు 28.85/28.85 మార్చి 29.55/29 60 మే 29.30/29.35 జూలై 28 60/28.60॥

మిడ్లింగ్	హాజరు	35 00
మే (గరిష్టధర)		34.88
(కనిష్టధర)		33 73

మే వాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	33.73
నిన్న		33.73
,, ముగింపు	వెల	34.13
నిన్న		33.76

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 5:

వేరుసెనగ: (581 పౌ 1-కి ఎక్స్ కోస్టా గిడ్డంగులు) మెషిన్ (సేల్సుటాక్సు తోసహా) బజారు రు. 131-8-0

ఆఫీసువద్ద రు.

వేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ 270-0-0 (టాల్‌కోల్) (సేల్సుటాక్సుతోసహా) రు. (గ్యారంటీ)

ఆముదం బజారుదేశీవరి ఎక్సుపెల్లర్ వర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది రు. 350-0-0

కొంకాయనూనె (39 పౌను గల డబ్బా) రు. 19-8-0

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ సేల్సుటాక్సుతో సహా వెల 70-12-0 పెట్లా బంగారు తులం 109-12-0 మూసబంగారు 108-4-0. సీమవెండి తులం 100-కి (రవి) 161-0-0 తులం వెండి 1-కి 1-10-6.

నూలుధరలు

మధుర మిల్లులు

20 నెం కౌ॥ (10 పౌనులు) రు13-5-0

40 నెం కౌ॥ (5 పౌనులు) రు 12-11-0, 60 నెం కౌ॥మొదటరకం (5 పౌనులు) రు 28-4-0, 60 నెం కౌ॥ రెండవరకం (5 పౌనులు)రు 18-11-6, 80 నెం కౌ॥ (5 పౌనులు) రు 29-4-0, 80 నెం కౌ॥ (కొముడు) (5 పౌనులు) రు

కోయంబత్తూరు ఇతరమిల్లులు

1½" నెం కౌ॥	(10 పౌ॥లు)	రు 6-6-0
2" నెం కౌ॥	(10 పౌ॥లు)	రు 6-12-0
4" నెం కౌ॥	(10 పౌ॥లు)	రు 8-6-0
6⅞" నెం కౌ॥	(10 పౌనులు)	రు 8-10-0
8⅞" నెం కౌ॥	(10 పౌనులు)	రు 8-14-0
10" నెం కౌ॥	(10 పౌనులు)	రు 10-2-0
12" నెం కౌ॥	(10 పౌనులు)	రు 10-11-0
14" నెం కౌ॥	(10 పౌనులు)	రు 10-15-0
20" నెం కౌ॥	(10 పౌ॥లు)	రు 13-5-0
40" నెం కౌ॥	(10 పౌ॥లు)	రు 21-3-0
60" నెం కౌ॥	(5 పౌ॥లు)	రు 18-11-6
80" నెం కౌ॥	(5 పౌ॥లు)	రు 29-4-0
30" నెం కౌ॥	(10 పౌ॥లు)	రు 17-12-6
32" నెం కౌ॥	(10 పౌ॥లు)	రు 18-6-0

దిగుమతియైన నూలు

150 'డి' ఇటలీ సీనియా పౌను 1 కి రు 9-0-0, 120 'డి' ఇటలీ సీనియా పౌను 1 కి 9-6-0, 150 (డి) ఇటలీసినియా పౌను 1 కి [illegible] 100 ప్రకాశమైన పౌను 1 కి 9-8-0 2/150 రెండు మడతలు పౌను 1 కి రు 11-12-0.

వైనతెలిసిన చిల్లరధరలకు తోడుగా వాణా కలితరవాటీలు అమ్మకాలకున్న ప్రత్యేకం.

బడ్జెట్ పై రాష్ట్ర కౌన్సిలులో చర్చ

భాషారాష్ట్ర నిర్మాణం : ఆంధ్రసభ్యుని హెచ్చరిక

చెన్నపురి, మార్చి 4: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలులో బడ్జెటుపై నాలుగో రోజు చర్చ జరిగింది.

శ్రీ కే. వెంకటస్వామి నాయుడుగారు బడ్జెటు రెండు కారణాల వల్ల ముఖ్యమైనదని చెప్పారు. [illegible]

[illegible]

... మందులలో మానవుల్ని నాశనం చేయనక్కరలేదు. ఇంత ధనవ్యయం కూడా అక్కరలేదు.

ప్రజలకు చక్కటి, వెలుతురు, పరిశుద్ధ ఆహారాల ప్రాముఖ్యతను తెల్పినచో [illegible] శ్రీ నారాయణరావుగారు కోరారు.

శ్రీ జయరాం రెడ్డియార్ ప్రభుత్వ [illegible]

ఫలహారానంతర చర్చ

[illegible]

మద్రాసు వివాదం

[illegible]

సయాల్‌కోట్ జమ్ము సరిహద్దు పై పాకీస్థానీయులదాడులు

కేంద్రశాసనసభలో ప్రశ్నలకు బల్దేవ్‌సింగ్ సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 4: ఇండియన్ యూనియన్‌లో సయాల్‌కోట్-జమ్ము సరిహద్దున ... [illegible] ... సమాధానం ఇస్తూ చెప్పారు.

ఫిబ్రవరిలో 27 దాడ్లు జరిగినవనీ, 9 గ్రామాలు తగులబెట్టబడినవనీ, బల్దేవ్ సింగ్ అన్నారు. [illegible]

ఇండియా పాకీస్థాన్ల వాణిజ్య ఒడంబడిక

[illegible]

నల్లమందు విశేషం

[illegible]

తూర్పు పాకీస్థాన్ అధికార భాష

బెంగాలీయేనని నాజీముద్దీన్ ప్రకటన

[illegible]

లెజిస్లేటివ్ కౌన్సిల్

ప్రశ్నోత్తరాలు

[illegible]

కౌన్సిల్‌లో మారిన పత్రం

[illegible]

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Printing Press ... No. 7 ...